## క్లుప్తంగా

### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

**మిర్యాలగూడ టౌన్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని బీసీ సాంస్కృతిక సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దూళిపాల ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేసి పరిపాలన సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అడవిదేవులపల్లి :** అడవిదేవులపల్లి, కొత్తనందికొండ సబ్‌స్టేషన్ల పరిధిలోని మరమ్మతులు ఉన్నందున నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఎల్. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని అడవిదేవులపల్లి, కొత్తనందికొండ, బాల్నేపల్లి, మొల్కచర్ల, చిట్యాల, బంగారికుంట తండ గ్రామాలో విద్యుత్‌సరఫరా నిలివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

**త్రిపురారం :** మండల కేంద్రానికి చెందిన నల పరాజు బాలయ్య సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అతడి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అనుముల బాలయ్య, అవిరెండ్ల అశోక్, దైద వెంకన్న, పడిశల మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### 26, 27న కేవీపీఎస్ శిక్షణ తరగతులు



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

**పెద్దఅడిశర్లపల్లి :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు ఈ నెల 26, 27వ తేదీల్లో నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్‌కుమార్ తెలిపారు.సోమవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నెలస్సన్, సైదులు, వెంకటయ్య, లక్ష్మయ్య, అంజి, కళ్యాణి, అనిత, తదితరులున్నారు.

### ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గుడిపల్లి వాసులు

**పెద్దఅడిశర్లపల్లి :** నూతనంగా ఏర్పాటైన గుడిపల్లి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో గుడిపల్లి గ్రామస్తులు వినతి పత్రం అంజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో అర్వపల్లి నర్సింహ, శ్రీనివాస్, సైదులు, తదితరులున్నారు.

### వీధి వ్యాపారులకు జరిమానా



జరిమానా విధిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**హాలియా :** మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ హెచ్చరించారు. సోమవారం హాలియాలో రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న పలువురు వ్యాపారులకు సుమారు రూ. 2వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ సతీష్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



చింతపల్లి : ప్రజావాణిలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి



వేములపల్లి : దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- ప్రజాపాలన అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలి
- అధికారులకు కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశం
- తొలి సోమవారం వెల్లువలా దరఖాస్తులు

**కొండమల్లేపల్లి :** ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం కావాలనే ఉద్దేశంతోనే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా చదవాలని, మండల స్థాయిలో పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. మండల, గ్రామస్థాయిలో రెగ్యులర్ శానిటేషన్, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రజాపాలన అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి అంశంపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇస్తామని అన్నారు.ప్రజావాణిలో మొత్తం 69 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, మండల ప్రత్యేక అధికారి, డీడబ్ల్యూఓ సక్కుబాయి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ సుజాత, ఎంపీపీ భవాని పాల్గొన్నారు.

**మిర్యాలగూడ :** ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారమే ధ్యేయం**

**వేములపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలన్నారు.

**సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, మండల ప్రత్యేకాధికారి మక్బుల్ అహ్మద్, ఎంపీడీఓ శారదాదేవి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీలు చైతన్య, పల్లా వీరయ్య, మాతంగి చంటి, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, తమ్మడబోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి, పుట్టల శ్రీను పాల్గొన్నారు.

**దామరచర్లలో..**

**మిర్యాలగూడ :** దామరచర్ల మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు, ఆయా సంఘాల వారు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు సాగు చేసుకుంటున్న పార్ట్- బీ భూములకు ప్రభుత్వం పట్టాలు అందించాలని, ధరణిలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ మండల నాయకులు ధీరావత్ లింగానాయక్, ధీరావత్ శాంతి, పోలెపల్లి ఉదయ్‌కుమార్ ప్రజావాణికి హాజరైన అదకపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో శాంతి, కోటయ్య, వెంకన్న, రాములు, శివ, లక్ష్మయ్య పాల్గొన్నారు. అదేవిధంగా పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ ఎంపీడీవో, ఏపీఓలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వాడపల్లి శ్రీరాములు, సైదులు పాల్గొన్నారు.

**డిండిలో 83దరఖాస్తులు స్వీకరణ**

**డిండి:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 83 దరఖాస్తులు వచ్చినట్లు నోడల్ అధికారి డానియల్ తెలిపారు. వారం రోజుల లోపు దరఖాస్తుల్లో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, తహసీల్దార్ ఎస్.తిర్పతయ్య, ఎంపీఓ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**సమస్యలు సత్వరమే పరిష్కరించాలి**

**మాడుగులపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డీఈఓ భిక్షపతి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజావాణిని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. సమస్యలపై 45 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీఓ స్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమల స్వామి, తహసీల్దార్ పద్మ, ఏఓ సైదానాయక్, ఎంపీఓ సంగీత, ఎంఈఓ బాలాజీ నాయక్, విద్యుత్‌శాఖ ఏఈ మణిదీప్ పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో ఎనిమిది దరఖాస్తులు**

**తిరుమలగిరి(నాగార్జునసాగర్):** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 దరఖాస్తులు వచ్చినట్లు మండల ప్రత్యేక అధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.రమేష్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**దరఖాస్తుల స్వీకరణ**

**పెద్దఅడిశర్లపల్లి :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో 67 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు వెంకటేశ్వర్లు, మల్లేశ్వర్‌రావు, తహసీల్దార్‌లు శ్రీనివాస్‌రావు, నర్సింహారావు, ఎంఈఓ తరి రాము పాల్గొన్నారు.

**పెద్దవూరలో 20 దరఖాస్తులు**

**పెద్దవూర:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మండలం నుంచి 20 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు హాజరయ్యారు. దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి సమస్యల పరిష్కరించినట్లు తెలిపారు.

**గుర్రంపోడులో..**

**గుర్రంపోడు :** మండలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందిన 25 దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు.

**చందంపేటలో..**

**చందంపేట :** ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పార్వతి, మండల ప్రత్యేక అధికారి జకాఫ్‌లు కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 289 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ గోవర్ధన్, ఎంఈవో సామ్య నాయక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా నేరేడుగొమ్ములో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీఓ సరోజా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వాంకుణావత్ బిక్కు నాయక్, జెడ్పీటీసీ బాలునాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సమస్యలకు సత్వరమే పరిష్కారం



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ :** ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజలు అందచేస్తున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓలు శేషగిరిశర్మ, కరుణాకర్, తహసీల్దార్ హరిబాబు, పీఆర్ ఏఈ ఆదినారాయణ పాల్గొన్నారు.

**అడవిదేవులపల్లిలో..**

**అడవిదేవులపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం అడవిదేవులపల్లిలోని రైతు వేదికలో నిర్వహించి ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి మాట్లాడారు. మొత్తం 232 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ కరుణాకర్‌రావు తెలిపా రు. కార్యక్రమంలో మండల తహసిల్దారు సురేష్, ఎంపీఓ, ఏవో తదితరులున్నారు.

### దరఖాస్తు చేసుకోవాలి



హాలియా: దరఖాస్తులు స్వీకరిస్తున్న మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావు

**హాలియా :** ప్రజలు తమ సమస్యల పరిష్కారాకి ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం అనుముల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఫిర్యాదుకు రశీదు ఇవ్వాలన్నారు. ప్రజావాణిలో వివిధ సమస్యలపై 27 దరఖాస్తులు అందగా వీటిలో ఉచిత విద్యుత్, గ్యాస్ సమస్యలపై 24 దరఖాస్తులు రాగా అధికారులు వెంటనే వాటిని పరిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీఓ సుజాత తదితరులు ఉన్నారు.

**త్రిపురారం :** ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్థాయి అధికారులు పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 35 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ మందకొడిగా సాగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఇంచార్జి ఎంపీడీఓ విజయకుమారి, ఇంచార్జి ఎంపీఓ రాజేంద్రకుమార్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలి**

**నిడమనూరు:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డీఓ శ్రీనివాసరావు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మొత్తం 55 దరఖాస్తులు వచ్చినట్లు ప్రత్యేకాధికారి నాగిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ వెంకటేశం, వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, ఎంఈఓ బాలునాయక్ పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కారం



దేవరకొండ : దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

**దేవరకొండ :** ప్రజావాణితో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. సోమవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మొత్తం 72 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంఈఓ మాత్రునాయక్ పాల్గొన్నారు.

**మున్సిపాలిటీలో..**

దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 దరఖాస్తులు స్వీకరించినట్లు కమిషనర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

**కొండమల్లేపల్లి :** ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ శ్రీరాములు కోరారు. సోమవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 51 దరఖాస్తులు వచ్చినట్లు ప్రత్యేక అధికారి ద్వారక్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనురాధ, ఎంపీఓ నరసింహారావు, వైద్యాధికారి ఉషారాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య





పాఠశాలను ప్రారంభిస్తున్న కాంప్లెక్స్ చైర్మన్

**హాలియా :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని చల్మారెడ్డి గూడెం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ముడుసు ప్రకాశ్ అన్నారు. అనుముల మండలం కొరివేనిగూడెంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను ఆయన సోమవారం పునఃప్రారంభించి మాట్లాడారు. కొరివేనిగూడెం గ్రామంలో ఐదేళ్లుగా విద్యార్థులు లేకపోవడంతో పాఠశాల మూతబడిందన్నారు. గ్రామపెద్దలు, యువకులు, తల్లిదండ్రుల సహకారంతో హెచ్‌ఎం మల్లిఖార్జున్ బడిబాట కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి బడిలో విద్యార్థులు చేరేందుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ పగిడిమర్రి శ్రీనివాస్, గ్రామస్తులు రవి, సైదులు, లక్ష్మణ్ ఉన్నారు.

### పనుల బాధ్యత అప్పగించాలి

**డిండి:** మండల పరిధిలో వావిల్‌కోల్ గ్రామపంచాయతీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన మైనర్ పనులను చేసే బాధ్యత అప్పగించాలని అమ్మ ఆదర్శ కమిటీ చెర్‌పర్సన్ వెంకటమ్మ సోమవారం ఒక ప్రకటనలో అధికారులను డిమాండ్ చేసారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతుల పనులు చేపట్టే బాధ్యత దక్కేలా చూడాలని కోరారు.

### సమస్యలు పరిష్కరించాలని వినతి

**మిర్యాలగూడ టౌన్ :** మున్సిపాలిటీలోని 10, 22, 23, 34వార్డుల్లో ప్రధాన నాలాలోకి రైస్‌మిల్లుల నుంచి వస్తున్న కలుషిత నీటిని నియంత్రించాలని కోరుతూ కౌన్సిలర్లు చిలుకూరి రమాదేవి, ఇలియాజ్ సోమవారం మున్సిపాలిటీలో జరిగిన ప్రజావాణిలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌కు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో టీపీఓ సోమయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఓ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

### బస్టాండ్‌లో నిర్మించే స్టాళ్లకు ఈ- టెండర్లు



డీఎం బొల్లెద్దు పాల్

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నూతనంగా నిర్మించే 12 స్టాళ్లకు టెండర్లు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెయిన్ రోడ్డుపై కొత్తగా నిర్మించనున్న టీఓటీ షాపుల టెండర్ వివరాల ఈ ప్రొక్యూర్‌మెంటు నోటిఫికేషన్ వెబ్‌సైట్లో డౌన్‌లోడు చేసుకోవాలన్నారు. జూలై 1వ తేదీ వరకు టెండరు దాఖలుకు అవకాశం ఉంటుందని డీఎం తెలిపారు.

### చెరువు ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలని వినతి



అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు సమస్యను విన్నవిస్తున్న మత్స్య సహకార సంఘం సభ్యులు

**మిర్యాలగూడ :** చెరువును ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మండలం తడకమళ్ల, వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘం సభ్యులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తమ గ్రామంలోని చెరువును కొందరు కబ్జా చేస్తున్నారని తెలిపారు. మత్స్యకారులు పలుమార్లు అధికారులకు వినతిపత్రం అందచేసినా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నారబోయిన ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న నాగయ్య పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేనిది



విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న దాతలు

**పెద్దవూర:** ప్రభుత్వ పాఠశాలలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని ప్రధానోపాధ్యాయుడు సురేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పర్వేదుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దండ దామోదర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు మాజీ సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దండ వీరారెడ్డి రూ.20వేల విలువైన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, క్రేయాన్స్, కాంపాక్స్ బాక్స్‌లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, రహీం తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలు కురవాలని ప్రార్థన

**మిర్యాలగూడ టౌన్ :** వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ పట్టణంలోని దుబ్బతండాలో గల విశ్వస పరిచర్య ప్రార్థన మందిరంలో సోమవారం పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కోటయ్య, వెంకన్న, సమతారెడ్డి, జ్యోతి, కరుణాకర్, రమాబాయి, సుధారాణి, మంగమ్మ, రాములమ్మ తదితరులున్నారు.

### ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ విష్ణుప్రియ

**కొండమల్లేపల్లి :** మండల కేంద్రానికి చెందిన విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ విష్ణుప్రియ మాట్లాడుతూ బ్యాంకులు తమ ఖాతాదారులకు అందిస్తున్న వివిధ రకాల సేవలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక లావాదేవీలను బ్యాంకుల ద్వారా జరపాలన్నారు. సదస్సులో కోమండ్ల సత్తయ్య, జవహర్‌లాల్, విడ్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయ కర్త అంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు వచ్చారు.. టీచర్ రాలే !



తాళం వేసి ఉన్న తరగతి గది ఎదుట నిలుచున్న విద్యార్థులు

**డిండి:** మండల పరిధిలోని నగారాదుబ్బతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం ఉపాధ్యాయురాలు హాజరుకాలేదు. పాఠశాల తరగతి గది తాళం తీయకపోవడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులు వేచి చూసి ఇళ్లకు వెళ్లిపోయారు. ఉన్న ఒక్క టీచర్ హాజరు కాకపోతే పాఠశాలను మూసివేయకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అనారోగ్య సమస్యల కారణంగా ఉపాధ్యాయురాలు పాఠశాలకు హాజరుకాలేదని ఎంఈఓ సామ్యనాయక్ తెలిపారు.

## రోడ్డెక్కిన మురుగు

- మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
- దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు
- మురుగు కాల్వల్లో పూడిక తీయాలని విజ్ఞప్తి



మిర్యాలగూడలోని డాక్టర్స్ కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

**మిర్యాలగూడ అర్బన్:** పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ కాలనీ రోడ్డుపైనే మురుగునీరు పారుతూ దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలే కాకుండా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీకి వస్తే ముక్కు మూసుకోవాల్సిందే అని రోగులు, వారి సహాయకులు వాపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది ప్రతి రోజు డ్రెయినేజీ కాలువను శుభ్రం చేయకపోవడంతోనే సమస్య ఏర్పడిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

**రోడ్ల వెంటే వ్యర్థాలు**

కాలనీలోని ఆస్పత్రుల వ్యర్థాలను సేకరించేందుకు మున్సిపల్ ట్రాక్టర్ సకాలంలో రాకపోవడం, ఒక్కోసారి రోజుల తరబడి కూడా తీసుకెళ్లక పోవడంతో వాటిని రోడ్ల వెంట పారబోస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా కాలనీలోని పలు ల్యాబ్‌ల నుంచి వ్యర్థాలు, బ్లడ్ ట్యూబ్‌లు, నీడిల్స్, ఉపయోగించిన సిరంజీలు రోడ్డుపైనే వేస్తున్నారు. దీంతో కాలనీలో నడిచి వెళ్లే వారికి గుచ్చుకున్న సంఘటనలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. దీంతో డాక్టర్స్ కాలనీకి వస్తే రోగాలు పోతాయనుకుంటే కొత్త రోగాలు వస్తాయేమోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ నీరు రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**దుర్వాసన వస్తోంది**



డాక్టర్స్ కాలనీలోని రోడ్డుపైనే మురుగునీరు పారుతోంది. దుర్గంధం వెదజల్లుతుండడంతో కాలనీ గుండా వెళ్లలేకపోతున్నాం. మున్సిపల్ సిబ్బంది కాల్వలను శుభ్రం చేయడం లేదు. అధికారులు స్పందించి డాక్టర్స్ కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలి.

– అప్పారావు, మిర్యాలగూడ